రంజిత్‌రెడ్డి గెలుపుతోనే చేవెళ్ల అభివృద్ధి


కేటీఆర్‌నగర్‌లో రంజిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న దొడ్ల వెంకటేష్‌గౌడ్

● రంజిత్‌రెడ్డికి మద్దతుగా కార్పొరేటర్ ప్రచారం

హైదర్‌నగర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఆల్విన్‌కాలనీ డివిజన్ కేటీఆర్‌నగర్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి కరపత్రాలు అందించి హామీలు నేరవేరుస్తున్న కాంగ్రెస్‌కు ఓట్లువేసి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, సీహెచ్ బాస్కర్, షౌకత్ అలీమున్నా, సయ్యద్, యాదగిరి, సంగమేష్, అగ్రవాసు, జనార్దన్, శ్రీనివాస్, కరుణాకర్ పాల్గొన్నారు.


మైలార్‌దేవుపల్లి డివిజన్ శ్రీరాంనగర్‌లో ప్రచారం చేస్తున్న డాక్టర్ రంజిత్‌రెడ్డి తనయుడు ఆర్యన్‌రెడ్డి తదితరులు

● మైలార్‌దేవ్‌పల్లిలో..

రాజేంద్రనగర్: కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డిని చేవెళ్ల పార్లమెంటు ఎంపీగా గెలిపిస్తే ఆ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని తెలంగాణ రాష్ట్ర పాడిపరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మైలార్‌దేవుపల్లి డివిజన్ శ్రీరాంనగర్, నేతాజీనగర్, వెంకటేశ్వర కాలనీ, బుద్వేల్ రైల్వేస్టేషన్ బస్తీలలో ఆయన తనయుడు ఆర్యన్‌రెడ్డితో పాటు నాయకులు సానెం శ్రీనివాస్‌గౌడ్, సామ ఇంద్రపాల్‌రెడ్డి, ఎన్.దనుంజయ్‌లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మహ్మద్ ఖాలేద్, కవితారెడ్డి, గోపాల్, శ్రీనివాస్ గుప్తా, బ్రహ్మాచారి, పి.గోపాల్, నర్సింహ్మాయాదవ్ పాల్గొన్నారు.

● శివరాంపల్లిలో..

శివరాంపల్లి బస్తీ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్‌యాదవ్ ఆధ్వర్యంలో గడ్డం రంజిత్‌రెడ్డిని గెలిపించాలని మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కోరని బాల్‌రాజ్, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే కాంగ్రెస్ కు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కేఏస్ దయానంద్, భరత్‌రెడ్డి, సాయిముదిరాజ్, కోరని శ్యామ్, పెండ్యాల శ్రీధర్, సీహెచ్ అమర్నాథ్, కోరని నరేందర్, కోరని పాండు, పి.ఉమామహేశ్వరి, గుంటి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.


సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కొండాపూర్ బీఆర్ఎస్ కార్పొరేటర్ షేక్‌హమీద్ తదితరులు

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

చేవెళ్ల: కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి సతిమణీ సీతారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని ఆలూర్, వెంకన్నగూడ గ్రామాల్లో నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమసస్యలను పరిష్కరిస్తూ ఆపదలో ఉన్న వారికి భరోసా ఇచ్చే ప్రజానేత రంజిత్‌రెడ్డి అని అన్నారు. చేవెళ్లలో రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డికి మరో అవకావం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో చేవెళ్ల ఇన్‌చార్జి పామెన భీంభరత్, సీనియర్ నాయకుడు సున్నపు వసంతం, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారు ఆగిరెడ్డి, పీఏసీఎస్‌చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి పెంటయ్యగౌడ్, మండల అక్షుడు వీరేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు రాములు, యాదమ్మ, మాజీ సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, అనంతరాములుగౌడ్, ప్రభాకర్, జంగారెడ్డి, బీమయ్య, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గోపాల్ యాదవ్ తదితరులు ఉన్నారు.


చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న రంజిత్‌రెడ్డి సతిమణీ సీతారెడ్డి

నాగదేవత ఆలయ వార్షికోత్సవం

వివేకానందనగర్‌కాలనీ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ సుమిత్రానగర్‌లోని నాగదేవత ఆలయ వార్షిక వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. వేడుకల్లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన చేపట్టారు. వందలాదిమంది భక్తులు వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, అల్లం మహేష్, నర్సయ్య, బాలరాజు పాల్గొన్నారు.

మేడేని కార్మికులు సంతోషంగా జరుపుకోవాలి

షాపూర్‌నగర్: కార్మికుల హక్కుల సాధనకు నిరంతర పోరాటం చేస్తామని రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్‌గౌడ్ అన్నారు. షాపూర్‌నగర్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కరించుకొనేందుకు అందరూ ఏకం కావాలన్నారు.





'బీసీ రిజర్వేషన్‌లపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు సరికాదు'

దుండిగల్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ జనగనన చేపడుతామని రాహుల్‌గాంధీ హామీ ఇవ్వడం పట్ల తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షుడు ఆరే మహేందర్ హర్షం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్‌లపైన ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు సరికాదన్నారు. కొంపల్లిలో జరిగిన బీసీ ఐక్యవేదిక కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు బీసీల రిజర్వేషన్‌లపైన స్పష్టమైన వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు కేంద్రంలో ఒక మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చెయ్యలేకపోయారని ఆరోపించారు. సమావేశంలో రాష్ట్ర బీసీ ఐక్య వేదిక కో-ఆర్డినేటర్ దశరథం, హైదరాబాద్ అధ్యక్షుడు మేడవరపు రాజేష్‌కుమార్, రంగుక్రాంతి, అఖిల్, ప్రశాంత్ ఉన్నారు.


కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న సత్యనారాయణ

కూకట్‌పల్లిలో లక్ష్మారెడ్డి విస్తృత ప్రచారం

కూకట్‌పల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని సంగీత్‌నగర్, కొమ్మనిగడ్డ ప్రాంతాల్లో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికంగా ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు ప్రజలు అండగా నిలబడాలని కోరారు. ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్, ప్రభాకర్ పాల్గొన్నారు.


శివాలయనగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

● **షాపూర్‌నగర్:** బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారితో గెలిపించాలని సూరారం డివిజన్ శివాలయనగర్‌లో కార్పొరేటర్ మంత్రి సత్యన్నారాయణ, డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్‌లు మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో కరువు, కష్టాలు మొదలయ్యాయన్నారు. కరెంట్ కోతలు, నీటిసరఫరా సరిగ్గా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. 13న జరిగే ఎన్నికల్లో ఢిల్లీ పార్టీలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమానికి పాటుపడే బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.


ఫతేనగర్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

● లక్ష్మారెడ్డిని గెలిపించండి

బాలానగర్: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్పొరేటర్లు ఆవుల రవీందర్‌రెడ్డి (బాలానగర్), పండాల సతీష్‌గౌడ్ (ఫతేనగర్) డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లక్ష్మారెడ్డికి మద్దతుగా నాయకులతో కలిసి డివిజన్‌లో పాదయాత్ర చేస్తూ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం వద్ద అప్పులే తప్ప.. నిధులు లేవు

బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి ఈటల రాజేందర్

ఓల్డుబోయినపల్లి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం వద్ద అప్పులే తప్ప.. సంక్షేమ పథకాల కోసం నిధులు లేవని, లంకెబిందెలు ఉన్నాయని వస్తే.. ఖాళీ ఖజానా కనిపిస్తోందని రేవంత్‌రెడ్డి ఎన్నో మీటింగుల్లో గోడు వెళ్లబోసుకున్నది నిజం కాదా అని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ గుర్తు చేశారు. మంగళవారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో హస్మత్‌పేట్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతు సంఘాల నాయకులు, కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలు తనకు తెలుసని, తనను ఎంపీగా గెలిపిస్తే సమస్యలను నేరుగా మోదీకి విశదీకరించే చనువు తనకు ఉందన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తామని హామీలు గుప్పించి వారి ఓట్లను దండుకున్న కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని మరిచిపోయిందని ఆరోపించారు. మద్యం నుంచి వచ్చే ఆదాయం తప్పా రాష్ట్ర ప్రభుత్వానికి మరో ఆదాయం మార్గం లేదన్నారు. దీనిని బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఏ రకమైన హామీలను నెరవేర్చలేదని అర్థమవుతోందన్నారు.


హస్మత్‌పేటలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

● మరోసారి బీజేపీని గెలిపించండి

కూకట్‌పల్లి: దేశ ప్రజల విశ్వాసం, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడే బీజేపీకి మరోసారి అధికారం అందించేలా ప్రజలు సహకరించాలని ఆ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఈటల మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారని, గడిచిన నాలుగు నెలల్లో ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగతా ఏ హామీనీ నెరవేర్చలేకపోయారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు 2,500, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల పింఛను ఇవ్వలేకపోయారని ఈటల పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమంతో దేశానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారన్నారు. అంతకు ముందు ఎల్బీ నగర్‌లో కార్యక్రమాలు పూర్తి చేసుకుని మెట్రో రైల్లో కేపీహెచ్‌బీ వరకూ ప్రయాణించారు. కార్యక్రమంలో నియోజకవ్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, కన్వీనర్ శ్రీకర్‌రావు, కార్పొరేటర్ మహేందర్, నాయకులు యంజాల పద్మయ్య, వడ్డేపల్లి రాజేశ్వర రావు, ప్రితంరెడ్డి, సందీప్‌మిశ్రా, సురేందర్‌రెడ్డి, షాజహాన్, విశ్వేశ్వర్‌రావు పాల్గొన్నారు.

● కొంపల్లిలో బీజేపీ ప్రచారం

పేట్‌బషీరాబాద్: మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా కొంపల్లి మున్సిపాలిటీలోని 12, 13 వార్డుల్లో బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్‌సీఎల్ నార్త్ నోబుల్ కాలనీలో ప్రచారాన్ని నిర్వహిస్తూ ఈటల రాజేందర్‌కు ఓటు వేయాలని ప్రజలను కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు వేయాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో శివాజీరాజు, రాజిరెడ్డి, సతీష్‌సాగర్, రాజశేఖర్‌రెడ్డి, చక్రదర్ గోపాల్ రెడ్డి, మహిళా నాయకులు సరితారావు, మాధురి, సూర్యకళ, లక్ష్మి పాల్గొన్నారు.


కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్ వద్ద..


కేపీహెచ్‌బీ కాలనీలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న ఈటల రాజేందర్





ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

జీడిమెట్ల: తాగుడుకు బానిసైన ఓ వ్యక్తి భార్యతో గొడవపడి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శ్రీకాకుళం జిల్లా, పాతపట్నంకు చెందిన సంపతి చెన్నారావు, భార్య రోజా, ఇద్దరు పిల్లలతో కలిసి చింతల్ చెరుకుపల్లి కాలనీలో నివాసముంటున్నారు. మేస్త్రీ పని చేస్తున్న చెన్నారావు నిత్యం మద్యం తాగి కుటుంబాన్ని పట్టించుకునేవాడు కాదు. ఈ విషయమై రెండు రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో మనస్తాపానికి గురైన చెన్నారావు మంగళవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.